గౌరవనీయ న్యాయమూర్తి కె. సురేందర్

క్రిమినల్ పిటిషన్ నెం.331/2021

**ఉత్తర్వు :**

1. బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో 18.12.2020 తేదీ న నమోదు చేసిన FIR నెం.778/2020 తో పిటిషనర్ అసంతృప్తి చెందినాడు. 2వ ప్రతివాది ఫిర్యాదు ఆధారంగా ఈ FIR నమోదు చేయబడింది.

2. తను 2017లో HSBC లో పనిచేసేటప్పుడు పిటిషనర్ ను కలిసిందని 2వ ప్రతివాది 17.12.2020 న ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదులో పేర్కొన్నది. పిటిషనర్ మరియు 2వ ప్రతివాది ఇద్దరూ 2019 సంవత్సరంలో శారీరక సంబంధంలో ఉన్నారు. పిటిషనర్ కొంత కాలం పాటు లైంగిక సంబంధం పెట్టుకున్న తర్వాత వివాహం చేసుకోవడానికి నిరాకరించాడు. గర్భనిరోధక మాత్రలు తీసుకోకపోవడం వల్ల ఆమె గర్భం దాల్చిందని పేర్కొంటూ అతను ఆత్మహత్యకు ప్రయత్నించినందుకు పిటిషనర్ ఆమెను నిందించాడు. ఆ ప్రయత్నము 21.03.2019 న జరిగింది. కోలుకున్న తరువాత, మళ్ళీ పిటిషనర్ మరియు 2వ ప్రతివాది శారీరక సంబంధంలో ఉన్నారు. అయితే, పిటిషనర్ వివాహానికి కట్టుబడి ఉండటంలో విఫలమయ్యాడు. 08.12.2020 న, పిటిషనర్ మరియు 2వ ప్రతివాది ఇద్దరూ కౌన్సెలింగ్ కోసం గచ్చిబౌలిలోని భరోసా కేంద్రానికి హాజరయ్యారు. పేర్కొన్న తేదీన, పిటిషనర్ మరియు అతని కుటుంబ సభ్యులు వివాహం గురించి చర్చించడానికి రెండవ ప్రతివాది కుటుంబాన్ని కలుస్తా అని హామీ ఇచ్చారు. అయితే, పిటిషనర్ మరియు అతని కుటుంబ సభ్యులు సాకులు చెబుతూ 2వ ప్రతివాది తల్లిదండ్రులను ఎన్నడు కలువలేదు. ఆమె నంబర్ ను కూడా బ్లాక్ చేశారు. 17.12.2020 న రెండవ ప్రతివాది పిటిషనర్ నివాసానికి వెళ్ళింది, కాని పిటిషనర్ మరియు ఇతరులు ఆమెను కలవడానికి నిరాకరించారు. పిటిషనర్ వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసి కొంతకాలం పాటు లైంగిక సంబంధం పెట్టుకున్న తర్వాత ఈ వివాహ సమస్యను ఆలస్యం చేస్తున్నందున, ఈ సమస్యపై దర్యాప్తు చేయడానికి ఫిర్యాదు నమోదైంది.

3. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసును నమోదు చేశారు. 02.02.2021 న, ఈ కోర్టు పిటిషనర్ అరెస్టుతో సహా అన్ని తదుపరి కార్యకలాపాలను నిలిపివేసింది.

4. రెండవ ప్రతివాది అటువంటి ఫిర్యాదులను దాఖలు చేసే అలవాటులో ఉన్నదని అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ వి.రవి కిరణ్ రావు సమర్పించారు. 2014లో, రాఘవేంద్ర అనే వ్యక్తిపై కూడా అదే ప్రాతిపదికన శారీరక సంబంధం కలిగి ఉన్నాడని, ఆ తర్వాత తనను వివాహం చేసుకోవడానికి

నిరాకరించాడని ఆమె ఫిర్యాదు చేసింది. 23.12.2014 న ఈ ఫిర్యాదు దాఖలు చేయబడింది. జూన్, 2021 నుండి డిసెంబర్, 2021 వరకు తనతో శారీరక సంబంధం కలిగి ఉన్నాడని మరియు ఆమెను వివాహం చేసుకోవడానికి నిరాకరించాడని పేర్కొంటు ఆమె 14.03.2022న కె.కిరణ్ రెడ్డి అనే వ్యక్తి పై కూడా మరో ఫిర్యాదు చేసింది.

5. IPC లోని సెక్షన్ 376 లేదా 420 లోని ఏ అంశాలూ కూడా ఫిర్యాదులో పేర్కొనబడలేదని సీనియర్ న్యాయవాది తెలిపారు. 2వ ప్రతివాది పిటిషనర్ ను ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకోవడానికి ప్రేరేపించింది అని 2వ ప్రతివాది మరియు పిటిషనర్ మధ్య జరిగిన వాట్సప్ సందేశాలలో ప్రతిబింబిస్తుంది. ఆమెను బలవంతంగా లైంగిక సంపర్కంలో నిమగ్నం చేశారని ఎటువంటి ఆరోపణలు లేన్నప్పుడు, అత్యాచార నేరంగా పరిగణించబడదు. రెండవ ప్రతివాదితో శారీరక సంబంధాన్ని పెట్టుకోవడానికి తప్పుడు వాగ్దానం చేయబడిందని ఫిర్యాదులో పేర్కొనబడలేదు, అందువల్ల, ఐపిసి సెక్షన్ 420 కింద నేరం నమోదు చేయబడదు.

6. 08.12.2020 న తేదీనే, పిటిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, దాని కోసం GD లో నమోదు చేయబడిందని సీనియర్ న్యాయవాది వాదించారు. 2వ ప్రతివాది తనను బలవంతంగా తన వద్దకు తీసుకువచ్చిందని, ఆమె అతన్ని బెదిరుస్తుందని పిటిషనర్ ఫిర్యాదు లో స్పష్టంగా పేర్కొనబడినది. అయితే, ఆ ఫిర్యాదు నమోదు చేయబడలేదు. పరిస్థితుల నుండి చూసినట్లుగా, ఏ కారణంగా అయిన తప్పుడు కేసు వేయబడినప్పుడు, ప్రొసీడింగ్స్ లను రద్దు చేయవలసి ఉంటుంది.

7. ఆయన వాదనలకు మద్దతుగా, గౌరవనీయ సుప్రీంకోర్టు యొక్క **ప్రమోద్ సూర్యభాన్ పవార్ వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం** కేసు తీర్పు పై న్యాయవాది ఆధారపడ్డారు. ఈ తీర్పులో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (Cr.P.C) యొక్క సెక్షన్ 482 ప్రకారం, హైకోర్టుకు "ఎక్స్ డెబిటో జస్టిటియే" (చట్టప్రకారం న్యాయం చేయడం) చేయడానికి స్వాభావిక హక్కులు ఉన్నాయి, అది నిజమైన మరియు ప్రధాన న్యాయం చేయడానికి సహాయపడుతుంది. అత్యాచారం కేసును విచారిస్తున్నప్పుడు, గౌరవనీయ సుప్రీంకోర్టు ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

> “18. పైన పేర్కొన్న కేసుల నుండి ఉద్భవించే చట్టపరమైన స్థితిని సంగ్రహించడానికి, సెక్షన్ 375కి సంబంధించి ఒక మహిళ యొక్క "సమ్మతి" ప్రతిపాదిత చట్టము పట్ల క్రియాశీలకమైనదిగా మరియు సహేతుకమైన చర్చను కలిగి ఉండాలి. వివాహం చేసుకుంటానని వాగ్దానం చేయడం వల్ల తలెత్తే "వాస్తవం యొక్క దురభిప్రాయం" ద్వారా

"సమ్మతి" కల్పితం చేయబడిందా అని నిర్ధారించడానికి, రెండు ప్రతిపాదనలను ఏర్పాటు చేయాలి. వివాహ వాగ్దానం తప్పుడు వాగ్దానంగా ఉండి ఉండాలి, అది చెడు విశ్వాసంతో ఇవ్వబడి ఉండాలి మరియు అది ఇవ్వబడిన సమయంలో కట్టుబడి ఉండాలనే ఉద్దేశ్యం లేకుండా ఉండాలి. తప్పుడు వాగ్దానం తక్షణ సంబంధాన్ని కలిగి ఉండాలి లేదా లైంగిక చర్యలో పాల్గొనాలని మహిళ తీసుకున్న నిర్ణయానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉండాలి."

8. ఏ ఒత్తిడి లేకుండా, నిందితుడితో లైంగిక సంబంధం పెట్టుకోవాలని తను మనస్ఫూర్తిగా తీసుకున్న నిర్ణయాని అత్యాచార నేరంగా తీసుకోబడదని చెప్పిన గౌరవనీయ సుప్రీంకోర్టు యొక్క **Dr. దృవరం మురలీధర్ సోనార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర మరియు ఇతరులు** తీర్పుపై కూడా ఆయన ఆధారపడ్డారు, లైంగిక చర్యకు పాల్పడేలా ఫిర్యాదిని ప్రలోభపెట్టే ఏకైక ఉద్దేశ్యంతో నిందితుడు వాగ్దానం చేసి ఉంటే, అలాంటి చర్య అత్యాచారానికి సమానమని గౌరవనీయమైన సుప్రీంకోర్టు పేర్కొంది. ఏదేమైనా, కేవలం నిందితుడు సృష్టించిన అపోహ కారణంగా కాకుండా నిందితుడి పట్ల తన ప్రేమ మరియు ఆకర్షణ కారణంగా బాధితురాలు లైంగిక సంపర్కం చేయడానికి అంగీకరిస్తే మరియు పరిస్థితుల కారణంగా, నిందితుడు వివాహం చేసుకోలేకపోయినట్లయితే, అటువంటి కేసులను భిన్నంగా పరిగణించాలి.

9. **మండల్ దీపక్ పవార్ వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం మరియు మరోకరు**, కేసులో పార్టీలు వివాహం లేకుండా గణనీయమైన సమయం పాటు శారీరక సంబంధాన్ని ఎంచుకున్నారు మరియు మూడు సంవత్సరాల తరువాత ఫిర్యాదు దాఖలు చేయబడింది, ఈ అత్యాచార కేసును గౌరవనీయ సుప్రీంకోర్టు విచారిస్తు **ప్రమోద్ సూర్యభాన్ పవార్ కేసు** (పైన పేర్కొన్న) తీర్పును బట్టి క్రిమినల్ ప్రొసీడింగ్స్ రద్దు చేయబడినాయి.

10. మరోవైపు, కేసు పరిస్థితులను బట్టి ప్రతి కేసును భిన్నంగా పరిగణించాలని, పిటిషనర్ రెండవ ప్రతివాదిని వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసి శారీరక సంబంధం కలిగి ఉండేలా ప్రేరేపించాడని 2వ ప్రతివాది తరపు న్యాయవాది సమర్పించారు. ఈ పరిస్థితులల్లో, ఇక్కడ పిటిషనర్ సృష్టించిన అపోహ కారణంగా, ఆ చర్యలు అత్యాచారం మరియు మోసము చేయుట శిక్షార్హమైన నేరానికి సమానం.

11. 2వ ప్రతివాది రెండు FIR లను దాఖలు చేసినందుకు వివాదం లేదు, అందులో ఒకటి నిందితుడు వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసి ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని, ఆ తర్వాత ఆమెను వివాహం చేసుకోవడానికి నిరాకరించాడని ఆరోపిస్తూ 23.12.2014న దాఖలు చేశారు. ప్రస్తుత ఫిర్యాదు తరువాత కూడా, జూన్, 2021 నుండి డిసెంబర్ 2021 వరకు నిందితుడు ఆమెతో శారీరక సంబంధం కలిగి ఉన్నాడని పేర్కొంటూ నిందితుడిపై రెండవ ప్రతివాది 14.03.2022 న ఫిర్యాదు దాఖలు చేసింది.

12. రెండవ ప్రతివాది మూడు FIR లలో పేర్కొన్న నిందితులతో శారీరక సంబంధం కలిగి ఉందని ఆమె చేసిన ఫిర్యాదుల నుండి తెలుస్తుంది. నిందితులు వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసిన కారణంగా వారి మధ్య శారీరక సంబంధం ఉన్నదని మూడు FIR లల్లోనూ ఇదే విధమైన ఆరోపణలు ఉన్నాయి.

13. 2వ ప్రతివాది ఫిర్యాదు ప్రకారం, ఆమె బ్యాంకులో పనిచేసేది మరియు ఆమే ఒక కళాకారిణి మరియు మోడల్ కూడా. 2వ ప్రతివాది, పిటిషనర్ ను శారీరక సంబంధానికి ప్రేరేపించి అతన్ని బలవంతం చేసిందని ప్రతిబింబిస్తున్న అనేక వాట్సప్ సందేశాలను అప్పీలుదారు తరపు న్యాయవాది దాఖలు చేశారు. అయితే, ఆరోపించిన విధంగా అత్యాచార నేరానికి పిటిషనర్ పై ఫిర్యాదు కేసు వస్తుందా అనేది పరిగణనలోకి తీసుకోవాలి.

14. 2017లో ఆమె HSBC బ్యాంకులో పనిచేస్తున్నప్పుడు పిటిషనర్ తెలుసునని ఫిర్యాదులో పేర్కొన్నది. 2019 సంవత్సరంలో వారు శారీరక సంబంధాన్ని కలిగి ఉన్నారు మరియు 2వ ప్రతివాది గర్భనిరోధక మాత్రలు తీసుకోకపోవడం వల్ల పిటిషనర్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు. 21.03.2019 న ఈ ఆత్మహత్య ప్రయత్నము జరిగింది. అతను కోలుకున్న తరువాత, 2019 సెప్టెంబర్ నెలలో మళ్ళీ ఇద్దరూ శారీరక సంబంధంలో ఉన్నారు. పిటిషనర్ తో 'లైంగిక సంబంధం' మరియు 'మోసం' అనే పదాలను ఉపయోగించడం మినహా, వివరించిన సంఘటనలల్లో పిటిషనర్ ఏ విధంగానూ రెండవ ప్రతివాదిని తనతో శారీరక సంబంధం పెట్టుకోవడానికి ప్రేరేపించలేదని ఆమె ఫిర్యాదు నుండి స్పష్టం అవుతున్నది. 2వ ప్రతివాది అతన్ని ప్రేమిస్తున్నదని మరియు వారు శారీరక సంబంధంలో ఉన్నరని రెండవ ప్రతివాది పేర్కొన్నది. అయితే, పిటిషనర్ లైంగిక సంబంధం కోసం ఆమెను ఉపయోగించుకొని ఆమెతో వివాహం నిశ్చయించుకోవడానికి లేదా ఆమెను వివాహం చేసుకోవడానికి నిరాకరించాడు. ఆ తరువాత పెళ్లి చేసుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

15. జూన్, 2021 నుండి డిసెంబర్, 2021 వరకు అందులో నిందితుడిగా ఉన్న ఎయిర్క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ తో శారీరక సంబంధం ఉందని 14.03.2022 నాటి ఫిర్యాదులో రెండవ ప్రతివాది ఆరోపించింది. ఆ ఫిర్యాదులో కూడా, ఆమె శారీరక సంబందంలో ఉంది మరియు ఆమె వివాహానికి కట్టుబడి ఉండమని అడిగినప్పుడు, అందులోని నిందితుడు ఆమెను వివాహం చేసుకోలేదు. తనను వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసినందున ఆమె శారీరక సంబంధం పెట్టుకుందని పేర్కొంటూ FIR నెం.544/2014 లో నిందితుడిపై కూడా ఇదే విధమైన ఆరోపణలు ఉన్నాయి.

16. ఇద్దరు వేర్వేరు వ్యక్తులపై రెండు ఫిర్యాదులు, ఫిర్యాదుకు ముందు ఒకటి మరియు ప్రస్తుత ఫిర్యాదు తర్వాత ఒకటి చేయబడిన నేపథ్యంలో, రెండవ ప్రతివాది శారీరక సంబంధం పెట్టుకోవడానికి ప్రేరేపించబడిందని లేదా మోసం చేయబడిందని చెప్పలేము. మూడు వేర్వేరు కేసులలో ముగ్గురు నిందితులు ఆమెను వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసి ఉండవచ్చు అనడంలో సందేహం లేదు. అయితే, 2014 ఫిర్యాదు లోని నిందితుడితో సంబంధానికి సంబంధించి అందులో ఫిర్యాదు చేసినప్పటికీ, ఆమె మళ్లీ ఈ పిటిషనర్ తో ఆ తర్వాత మరో వ్యక్తితో శారీరక సంబంధం పెట్టుకుంది. ఈ వింత పరిస్థితులలో 2వ ప్రతివాది పిటిషనర్ తో లైంగిక సంబంధం పెట్టుకోవాలని బలవంతం చేయబడిందని లేదా ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించబడిందని చెప్పలేము.

17. 2వ ప్రతివాది పిటిషనర్ తో పరస్పర అంగీకారం తో లైంగిక సంబంధంలో నిమగ్నమయింది. ఆమె ఫిర్యాదు నుండి చూసినట్లుగా, సమ్మతి అనేది ఏదైనా దురభిప్రాయంపై ఆధారపడి ఉందని చెప్పలేము. ఇది శారీరక సంబంధం కలిగి ఉండటానికి ఏకైక కారణం వివాహం చేసుకుంటానని వాగ్దానం చేయడం అనే కేసు కాదు. ఫిర్యాదులో కూడా, ఇక్కడ 2వ ప్రతివాది ఆమె చేసిన చర్యల వల్ల పిటిషనర్ ఆత్మహత్యకు ప్రయత్నించాడని పేర్కొన్నది.

18. ఇలాంటి పరిస్థితులల్లో, ప్రమోద్ సూర్యభవన్ పవార్ కేసు (పైన పేర్కొన్న) మరియు మండల్ దీపక్ పవార్ కేసు (పైన పేర్కొన్న), కేసులల్లో FIR లను గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. ప్రస్తుత కేసులో కూడా, పెద్దల మధ్య పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం ఉంది మరియు వివాహం జరగలేదు. పిటిషనర్ అతనితో లైంగిక సంబంధం పెట్టుకోవడానికి 2వ ప్రతివాదిని ప్రలోభపెట్టినట్లు, ఆమె ఇష్టం లేకుండా, వివాహం చేసే హామీ ఇచ్చిన తరువాత మాత్రమే, 2వ ప్రతివాది ఆ హామీ నమ్మి శారీరక సంబంధం పెట్టుకున్నట్లు సూచనలేమీ లేవు. ఐపిసి సెక్షన్ 376 లేదా సెక్షన్ 420 యొక్క అంశాలు ఏవి కూడా రూపొందించబడలేదు.

19. పైన పేర్కొన్న చర్చను దృష్టిలో ఉంచుకుని, బాచుపల్లి పోలీస్ స్టేషన్ యందు తేదీ 18.12.2020 నాటి ఎఫ్ఐఆర్  నెం.778/2020 లో పిటిషనర్ పై పెండింగ్లో ఉన్న విచారణలు దీని ద్వారా రద్దు చేయబడినాయి.

20. క్రిమినల్ పిటిషన్ అనుమతించబడినది. పర్యవసానంగా, ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి ముగిసివేయబడినాయి.

______________

కె.సురేందర్, న్యాయమూర్తి.

తేదీ : 22.08.2023